కథ
శ్రీకాకుళం

# గాలిగోపురం

-ఎ.సువర్ణ

"నేను కని పెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత ఉద్యోగస్థులైన నా బిడ్డలకు పెళ్లిళ్లు చెయ్యాలి... ఉపనయనాలు చెయ్యాలి... అందుకు నా పక్క నీ భార్య వుండాలి.... రామాయణ కాలంలో సీతమ్మ వారిని అడవులకు పంపించిన శ్రీరామచంద్రుడు అశ్వమేధయాగం చెయ్యాలనుకుంటే పక్కనే సీతమ్మ వుండాలి. అందుకు ప్రత్యామ్నాయంగా బంగారు సీత విగ్రహాన్ని చేయించి పక్కన పెట్టుకు అశ్వమేధ యాగం చేశాడు.

కన్యాశుల్కం సినిమాలో అగ్నిహోత్రావధాన్లు ముక్కుపచ్చలారని కూతుర్ని కాటికి కాళ్లుచాచుకున్న ముసలాడికిచ్చి పెళ్లి చెయ్యాలనుకుంటే భార్య అందుకొప్పుకోక పీటల మీదే కన్నె ధారపొయ్యడానికి పక్కన కూర్చోనంటే ఆమె రెవిక బొడ్లో దోపుకు కన్నెధారపోస్తానంటాడు అగ్నిహోత్రావధాన్లు.

ఈ రెండు సూత్రాలు ఇప్పుడు వర్తించవు. భార్య లేని మగాడైనా సరే, భర్త పోయిన స్త్రీ అయినా తను కన్న బిడ్డల శుభకార్యాలు చెయ్యాలంటే, దగ్గిరో, దూరమో అయిన దంపతులను ఆశ్రయించాల్సిందే..!

అమ్మో అందుకు చచ్చినా నా మనసు అంగీక రించదు. నా కన్న బిడ్డలకు, కనని మరో దంపతులు నా కొడుకులకు బ్రహ్మోపదేశం చేసి గాయత్రి ఉపదేశించడమా...? నా కాబోయే అల్లుని కాళ్లు నేనే కడగాలి. నా కొడుకులకు స్నాతక జందెం నేనే వెయ్యాలి... అలా వాళ్లకు నా చేతుల మీదుగా శుభ కార్యాలు చెయ్యాలంటే వాళ్ల కన్నతల్లి వుండాలి. నేను నా ఇల్లలు కూడా అంత అదృష్టానికి నోచుకోలేదు... నేను ప్రేమించి పెళ్లి చేసుకున్న శ్యామి ముత్యాల వంటి ముగ్గురు పిల్లల్ని కని నా చేతిలో పెట్టి కళ్లు మూసింది... అనుకున్న వేణు తమ ప్రేమ, వివాహం గుర్తుచేసుకున్నాడు.

○ ○ ○

"జీవితమే సఫలము... ఈ జీవితమే సఫలము... రాగ సుధా భరితము... ప్రేమయే మధురము... జిక్కి అనార్కలి సినిమాలో పాడిన పాట ఎక్కడనుంచో గాలిలో తేలుకుంటూ చెన్నై మెరీనా బీచిలో చెయ్యి చెయ్యి పట్టుకు నడుస్తున్న ప్రేమికులు వేణు శ్యామల చెవులలో అమృత ధారలు కురుస్తున్నట్లుగా వినిపిస్తూంటే పులకించిపోయి ఇద్దరూ ఒకరికొకరు మరింతగా దగ్గరయ్యారు.

"వేణూ మరి మన ప్రేమ సఫలం అయ్యే దెప్పుడు...? మనం పెళ్లి చేసుకునేదెప్పుడు..." అన్న ప్రియురాలి మాటలకు ఆలోచనలో పడ్డాడు వేణు.

ప్రేమించుకోవడం వాళ్ల సొంత విషయం. పెళ్లి అలా కాదు. రెండు కుటుంబాలకు సంబంధించింది... ప్రేమకు కుల మతాలు, ధనిక బీద అనే తేడాలుండవు.

'కయ్యానికైనా వియ్యానికైనా సమ ఉజ్జీ వుండా'అంటారు. పెళ్లి చేసుకోబోయే అమ్మాయి అబ్బాయి ఒకే మతానికి, ఒకే కులానికి చెందినవారై వుండాలి... ఇద్దరి తరఫు కుటుంబాలు పేదవారో, మధ్యతరగతి వారో, ధనికులో అయి వుండాలి.

ఇలాంటి తేడాలు వేణు శ్యామలల మధ్య లేవు. ఉన్నదల్లా వేణు మీదున్న బాధ్యతలు.

వేణు ఎనమండుగురు పిల్లలలో మొదటి సంతా నం. ఇంజనీరింగ్ చదువు చెప్పించిన వేణు తండ్రి

## అమ్మ జోల

ఎన్ని యుగాలుగా ఎన్ని జన్మల నుండి
ఎంతగా నే తపియించినానొ
ఈ జన్మమందు నా యీ తెలుగునేలపై
పుట్టి పొర్లాడెడు పుణ్యమబ్బె
అమ్మ నాన్నా యంచు అల్లారుముద్దుగా
తెలుగు ప్రాబలుకుల పలుకగంటి
ఆటలో పాటలో మాటలో మాయమ్మ
బాసయే నాకుగ్గుపాల గలిసె
ఎంత తీయనిదమ్మ నా యింటి పలుకు
ఎంత సొగసైనదమ్మ నా యింటి బాస
మురిపెములు హొయల్ సింగారములు పొసంగి
వేల యేండ్లకు నైన ఉయ్యాలలూపు.

-కట్టా నరసింహులు

కొడుకు సంపాదనాపరుడవగానే అంత పెద్ద కుటుంబ బాధ్యతలను కొడుకు మీద మోపి కన్ను మూసాడు.

కొడుకు పెళ్లి చేసుకుంటే వచ్చే కోడలు ఎలాంటిదో నని తల్లి చెల్లెలి పెళ్లి మాత్రం చేసి తరువాత కొడుకుని చేసుకోమంటుంది.

"అమ్మా కాత్యాయినింకా చిన్నపిల్ల. దానికిప్పుడే పెళ్లి ఏమిటి? చదువుకుంటున్నదిగా! చదువుకోనీ. డిగ్రీ వరకూ చదువుకోందే ఎవరూ పెళ్లిచేసుకోరు. పెళ్లి చేసుకుంటే మీ బాధ్యతలు విస్మరిస్తానన్న దిగులేం పెట్టుకోకండి. మీరందరూ నా రక్తం. బ్లడ్ ఈజ్ థిక్కర్ దెన్ వాటర్ అంటారు ఇంగ్లీషులో. నా రక్తాన్ని నేను బలహీనం చేస్తానా అమ్మా...!" అన్న వేణు,

"అమ్మా శ్యామల పోస్టు గ్రాడ్యుయేషన్ కూడా పూర్తిచేసింది. ఆమె అమ్మ నాన్నలకు కూతురు పెళ్లి చేసెయ్యాలని తొందరపడుతున్నారు...!" అని తల్లికి నచ్చచెప్పి వేణు శ్యామలను అందరి అంగీకారంతో పెద్దల ఆశీర్వచనములతో అగ్నిసాక్షిగా వివాహం చేసుకున్నాడు.

"ప్రతీ రాత్రి వసంతరాత్రి..." అని ప్రతీ రాత్రిని వసంత రాత్రిగా చేసుకుని నూతన దంపతులు జీవన మాధుర్యాన్ని గ్రోలుతూ జీవితాన్ని సఫలం చేసుకున్నారు వేణు శ్యామల దంపతులు.

భార్య మోహంలో పడి బాధ్యతలు విస్మరించలేదు వేణు. అతనిది మోహం కాదు ప్రేమ. నిర్మలమైన ప్రేమ. నిశ్చలమైన ప్రేమ. తండ్రి తనమీద మోపిన బాధ్యతలకు పూర్తి న్యాయం చేశాడు వేణు.

చెల్లెలు చదువైపోగానే తగిన అబ్బాయిని చూసి తన తాహతుకు తగ్గట్టుగా కట్నకానుకలిచ్చి వివాహం జరిపించాడు... తమ్ములందరిని టెన్త్, ప్లస్ టూల వరకో, ఏవో బి.ఎస్సి., బి.కామ్. అన్నీ సాధారణ కాకుండా ఇద్దరు తమ్ములను మెడిసిన్ చదివించి డాక్టర్లగాను, తతిమా ఇద్దరు తమ్ముళ్ళను ఇంజనీరింగ్ చదివించి ఇంజనీర్లగాను చేశాడు.

కాలప్రవాహంలో వేణు శ్యామల ప్రేమలతకు ముగ్గురు పిల్లలు పుట్టారు. దేముడికి వీళ్లమీద కన్ను పడింది. ముగ్గురు పిల్లలు పుట్టినా వీరి ప్రేమ పరిమళాలు కొంచెం కూడా తగ్గలేదని...

ప్రేమించి పెళ్లి చేసుకుని దంపతులైన ప్రేమికులే అరుదు.. వివాహం చేసుకుని, పిల్లల్ని కని తమ ప్రేమను అపురూపంగా కాపాడుకురావడం ప్రపంచ వింతలలో ఒకటి. ఏ దేశ చరిత్ర చూసినా భగ్న ప్రేమికులే కానీ ఫలించిన ప్రేమికులే మనకు కనపడరు.

అయ్యో... ఇద్దైనా చేసి ఈ ప్రేమికులను విడదియ్యాలనుకున్న విధికి ఆర్డర్సు పంపించాడు దేముడు మహానుభావుడు.

రాజుగారు తల్చుకుంటే దెబ్బలకు కొదవా... విధి వెంటనే తన ప్రభావాన్ని ఆ దంపతుల మీద చూపించింది.

దాని మహత్యం...!

---

## పులకింత

పుస్తకం రాసే కవి కష్టం
బిడ్డను మోస్తున్న తల్లిదీ - ఒకటే!
పుస్తకాన్ని చూశాక - కన్నతల్లిలాగే కవీ పులకిస్తాడు!

## గొప్పవాడు

ఇతరుల్ని కంట్రోల్ చేస్తే పవర్‌ఫుల్
తననే తాను చేసుకుంటే సూపర్‌మేన్

## నువ్వెక్కడ

వ్యాపారులకు లాభమే ధ్యేయం!
రాజకీయులకు ఓట్లే లక్ష్యం!
ప్రజాక్షేమమా నువ్వెక్కడ?

## హైవే

అసాధ్యాన్ని - డిక్షనరీ నుండి తీసేయ్!
అదే కలల సాకారానికి హైవే!

## పదవీ విరమణ

పదవీ విరమణ శుభాకాంక్షల ఫొటోల్లో
భార్యాభర్తలుంటారు!
పదవీ బాధ్యతల నుండి - విముక్తి మాత్రం
భర్తకే! భార్యక్కాదు!

## కొట్టి నానీలు

వాడని డబ్బూ / లోడెడ్ గన్నూ
కలిగిస్తాయి / ధైర్యం ఆత్మవిశ్వాసం!
నిన్నలు / మన అన్నలు
రేపులు / ఆశల్ని రేకెత్తించే దీపాలు!
పిల్లల్ని నాన్నా పెంచగలడు
డబ్బు అమ్మా సంపాదిస్తుంది
ఇది / నేటి నిజం!

-కొట్టి రామారావు

శ్యామల ఈ మధ్య తరచూ విపరీతమైన తల నొప్పితో విలవిల్లాడుతున్నది. చాలామంది డాక్టర్లకు చూపించాడు. ఎన్నో విధాలైన వైద్యాలు వేణు చేయించినా శ్యామల శిరోవేదన ఎంతమాత్రం ఉపశమించ లేదు.

ఢిల్లీ తీసికెళ్లి ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చూపించాడు. అక్కడి బ్రెయిన్ స్పెషలిస్టులు తలను స్కాన్‌చేసి శ్యామలకు బ్రెయిన్ ట్యూమర్ అని నిర్ధారించారు. ఇక ఆపరేషన్ ఒక్కటే వైద్యం అని నిర్ధారణగా చెప్పారు.

"మిస్టర్ వేణూ మీ మిసెస్‌కు అధికమైన బుర్ర... అందుకనే ఆమె ఎం.ఎస్‌సి. స్టేట్ ఫస్ట్‌లో పాసయ్యారు. గోల్డ్ మెడల్ సంపాదించుకుని, పిహెచ్.డి. చేసి డాక్టరేట్ తీసుకోగలిగారు. సంగీతం అద్భుతంగా పాడతారు. ఇన్ని పనులు చేసిన అధికంగా ఉన్న బుర్ర కాస్త దెబ్బతిన్నది. ఆమె తలనొప్పికి అదే కారణం. తలలో అధికంగా పెరిగినదాన్ని వెంటనే ఆపరేట్ చేసి తొలగించాలి" అన్న డాక్టర్ మాటలు వేణుకు గాభరాను కలిగించాయి.

"మీరేం అంటున్నారు డాక్టర్?"

"అవును మిస్టర్ వేణూ, మీ భార్యకు బ్రెయిన్ కాన్సర్."

"అమ్మో బ్రెయిన్ కాన్సరే... ప్రాణానికేం అపాయం లేదు కదా!" కంట నీరు పెడుతూ అడిగాడు వేణు.

"ఓ! మిస్టర్ వేణూ... వైద్యశాస్త్రం ఎంతగానో అభివృద్ధి చెందింది. ఎలాంటి మొండి రోగాలకైనా నయంచేసే ఎన్నో పవర్‌ఫుల్ మెడిసిన్స్ వచ్చాయి. మీకు తెలుసో లేదో వేణూ.. ఓ ప్రసిద్ధ క్రికెట్ ఆటగాడి చెల్లెలు గొప్ప నాట్యకళాకారిణి. ఆమెకు మీ మిసెస్‌కు మల్లేనే బ్రెయిన్ ట్యూమర్. మా ఆస్పత్రికే తీసుకొచ్చారు. మా వైద్య బృందం బ్రెయిన్ ఆపరేషన్ చేసి లోపల పెరిగిన అదనపు పెరుగుదలను ఆపరేట్ చేసి తీసేశారు. ఆమె పరిపూర్ణ ఆరోగ్యవంతురాలై మళ్లీ నాట్య ప్రదర్శనలు ఇవ్వడం మొదలుపెట్టింది. అలాగే మీ వైఫ్‌కి ఆపరేషన్ చేస్తే పరిపూర్ణంగా కోలుకుంటుంది."

డాక్టర్లు శ్యామలకు ఒకసారి కాదు మూడుసార్లు చేశారు బ్రెయిన్ ఆపరేషన్. చేసిన నాలుగైదు నెలలలోనే మళ్లీ మళ్లీ పెరిగి ఆఖరికి శ్యామల ప్రాణాలనే బలితీసుకుందా దిక్కుమాలిన బ్రెయిన్ ట్యూమర్.

మట్టితోను, మానవులతో ఉన్న మనుష్య లోకాన్ని

## అంత'రంగా'లు నానీలు

అలలకు
చావేలేదు
విరిగిన అల
తిరిగి పుడుతూనే వుంటుంది

కనుపాపలలో
నల్లబంగారం
లోకాన్ని చూపే
కాంతి పుంజం

ఎండా వానల
ప్రణయం ఫలితమే
ఆకాశంలో
హరివిల్లు

మబ్బులకు కూడా
కష్టాలుంటాయి
అందుకే
అంత కన్నీటి ధార

రంగురాళ్ళకు
ఆశపడకు
బెడిసికొట్టిందా
అవి మృత్యుమందిరాలు

చిన్నారుల పాలిట
యమపాశాలు
మేన్‌హోల్స్
తస్మాత్ జాగ్రత్త!

చరిత్ర పుటల్లో
మధుర స్మృతులే కాదు
రక్తపు మరకలూ
ఉంటాయి.

మట్టిలో మాణిక్యాన్ని
వెలికితీస్తున్నాడు
ఎవరు?
ఉపాధ్యాయుడు

మా వాడికి
కడుపు నొప్పిట
అవును ఇవాళ
స్కూలు తెరిచారు

–గాదిరాజు రంగరాజు

## వాడికి రాజకీయాలొద్దు

**చ**దువు'కొన'డానికెళుతున్న
సౌభాగ్యవంతులారా.../ చదువుకోడానికొస్తున్న
నిర్భాగ్యులను చూడండి.
మట్టివాసనకు మురిసిపోతూనే
ఒళ్లు హూనం చేసుకుంటూ
పల్లెల్లోంచి వస్తున్న / ప్రతిభామూర్తులు వాళ్లు.
సానబడితే చాలు
వెలుగునిచ్చే విలువైన బడుగులు వాళ్లు.
అయితేనేం... / అమాయకత్వం, ఆప్యాయతల్ని
అతి జాగ్రత్తగా వెంట తెచ్చుకుంటే
సీనియర్ మాస్క్ ముఖాలు
వాటిని ఛిద్రంగా చిదిమేస్తున్నాయి.
అడవుల్లో తోడేళ్లను చూసినా
హడలుపుట్టని అమాయకత్వం
నగరాల్లోని ముసుగు మనుషులకు
నజరానాగా బలైపోతున్నప్పుడు
ఉద్యమించాలనుకునే పెదాల్లో
తడారిపోతోంది మరి.
జండాకు 'జై' అనేవాడు లేకపోతే
ఉద్యమానికి ఊపిరెక్కడుంటుందీ,
అసలు రూపెలా వుంటుంది.
అందుకే... / అవసరానికి వాడుకోడానికి
విలువైన పావులు వాళ్లు.
వెంటేసుకుని తిరగడానికి /నిలువెత్తు జీవులు వాళ్లు.
అయితేనేం... / వాళ్లనలా వదిలేయండి.
ఎండిన డొక్కలతో / పీక్కుపోయిన మొహాలతో
వృద్ధాప్యములో పెద్దలు/ఊళ్లల్లో ఆశగా చూస్తున్నారు.
అందుకే ఆ యువకులను
అనవసరంగా బలిచేయకండి.
రాజకీయపు ఉద్యమాలను
విద్యాలయాల్లోకి రానీయకండి.
ఊసరవెల్లి ఉపన్యాసకులను
ఆసరా చేసుకుని ఆరాధించకండి.
ఆలోచించి అడుగేస్తే చాలు
విద్యార్థికి ఉద్యమంతో పనేముందని!
ఆద్యంతం చదువుకుంటే చాలు
అనవసరపు రాద్ధాంతాలెందుకని!!

–కన్నోజు లక్ష్మీకాంతం

వదిలేసి నక్షత్రాలతోను, దేవతలతోను మెరిసే ఈ ఆకాశ లోకానికెళ్లిపోయింది ప్రేమించి పెళ్లిచేసుకుని ప్రాణాధికంగా ప్రేమించే భర్తను, వారి ప్రేమకు ప్రతిరూపాలైన ముగ్గురు పిల్లలు ఇంకా కూడా పూర్తిగా తెరవకముందే...!

క్రౌంచ మిథునంలోని ఆడపక్షి వేటగాని బాణానికి బలైపోతే ఏకాకి అయిపోయిన మగపక్షి విలపించినట్లుగా విలపించాడు భార్యను బాసిన వేణు... విలవిల్లాడాడు.

ఎంతగా భార్య మరణానికి దుఃఖించినా బాధ్యతలను విస్మరించి, తమ బిడ్డలను గాలికొదిలేసి గడ్డాలు, మీసాలు పెంచి పిచ్చివాడుగా వేణు తమ కన్నబిడ్డల పెంపకాన్ని మరిచిపోలేదు. అటు అమ్మమ్మ తాతల మీదో, నాయనమ్మ మీదో వదిలెయ్యలేదు. అట్లా అని తల్లి తండ్రి రెండు తనే అయి తన పిల్లల్ని పెంచలేదు.

పిల్లలకు తల్లి ప్రేమ ఆదరణలు తప్పకుండా కావాలి. తల్లి బాధ్యతలను తను నిభాయించలేడు. తను బాధ్యతాయుత ఉద్యోగస్థుడు. మూడు తరాలు కాదు కదా ఈ తరంలోనే కూర్చుని తినగలిగేంత ఆస్తిపాస్తులేం లేవు. తన సంపాదనతోనే కుటుంబం గడవాలి. తను ఉద్యోగ బాధ్యతలతో బయట తిరిగితే పిల్లల ఆలనా పాలనా చూడడానికి ఇంట్లో ఓ ఆడతోడు కావాలి. అందుకే తను మళ్లీ పెళ్లి చేసుకోవాలనే నిర్ణయానికొచ్చాడు వేణు.

పెళ్లి చేసుకునే ముందు తనకు భార్యగా చేసుకుని తరువాత తను కన్న పిల్లలకు తల్లిగా చేసిన ఆ మహా ఇల్లాలు చనిపోయిన, తన సవితి పిల్లలను తన కన్న పిల్లలుగా చూసుకుని వాళ్లను తన పూర్ణ ప్రేమనిచ్చి పెంచింది. బాధ్యతతో చదివించింది ఇందిర.

వారి మధ్య సవితి పిల్లలు, సవితి తల్లి అన్న భావం పొరపాటున కూడా తలెత్తలేదు. కానీ సమాజం మాత్రం మరిచిపోలేదు.

ఇరుగు పొరుగు వాళ్లు.. నీకంటూ ఓ పిల్లను తొమ్మిది మాసాలు మోసి కని పెంచకుండా సవితి పిల్లల్నే నీ సొంత పిల్లలుగా చూసుకుంటున్నావు. వాళ్లు నిన్నలా చూసుకోరు పెద్దవాళ్లయాక. ఇప్పుడంటే చిన్నపిల్లలు.

వేణు ముగ్గురు పిల్లలు పుట్టగానే ఇహ పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్నాడు. కనుక వేణు వల్ల ఇందిరకు పిల్లలు పుట్టే అవకాశం లేదు.

బ్రాహ్మడు మేక కథలో మల్లే యజ్ఞానికని నల్లటి మేకను తీసికెడుతున్న బ్రాహ్మడి వద్ద నుంచి ఎలాగైనా మేకను కొట్టెయ్యాలనుకున్న నలుగురు దొంగలు ఒకరి తరువాత ఒకరిగా అది మేక కాదు కుక్క అని చెప్పి నమ్మించి, బ్రాహ్మణుడు ఆ మేకను అక్కడే వదిలిపెట్టేట్టు చేసినట్టుగా, అమ్మలక్కలు పనిగట్టుకుని ఇందిర బ్రెయిన్ వాష్ చేశారు.

ఫలితం... ఇందిర హిస్టీరియా రోగిలా మారింది. తరచూ జుట్టు పీక్కోవడం, పిల్లల మీద విసుక్కోవడం, కాలేజీల్లో చదువుకుంటున్న వాళ్లకు సమయానికి అన్నం వండిపెట్టకుండా పూజలు, పునస్కారాలని ఇంట్లో దేముడి పటాల ముందు కూర్చోవడం, లేకపోతే గుడికెళ్లడం చేసేది.

ఇందిరలోని ఈ మార్పుకు పిల్లలు, వేణు తల్లడిల్లిపోయారు.

ఏనాడో చనిపోయిన శ్యామల కలలోకొచ్చి తనని తన దగ్గరకు రమ్మని పిలుస్తున్నదని, మధ్య రాత్రిలో లేచి నడిచి బయటకు వెళ్లిపోతుంది. అలా వెళ్లినామెను వేణు వెనకాలే వెళ్లి ఇంటికి తీసుకొస్తాడు.

వేణు భార్యను సుప్రసిద్ధ సైకియాట్రిస్టుకు చూపించాడు. అయినా ఫలితం శూన్యం.

ఓ రాత్రి నిద్రలో లేచి నడిచి వెళ్లిన ఇందిరను గమనించలేదు గాఢనిద్రపోయిన వేణు. తెల్లారి లేచి ఇందిర కనపడక గాభరాపడి ఊరంతా వెతికాడు. ఎక్కడా కనిపించపోయేసరికి కంప్లెయింట్ ఇచ్చాడు.

ఊరి చివరనున్న చెరువులో శవంగా తేలిన ఇందిరను కనుగొనగలిగారు పోలీసులు.

"సారీ సార్, మీ మిసెస్‌ని ప్రాణాలతో మీకు అప్పగించలేకపోతున్నందుకు" అని ఫార్మాలిటీస్ అన్నీ పూర్తిచేసి మృతదేహాన్ని అప్పగించారు పోలీసులు.

"అయ్యో నా కర్మ ఇలా కాలిందా. మళ్లీ నా పిల్లలకు తల్లి కరువైందా?" అని నెత్తి బాదుకుంటూ విలపించి శవసంస్కారం చేశాడు వేణు.

ముత్యాల్లాంటి పిల్లలు ఇందిర పెంపకంలో రత్నాలయ్యారు. పెద్దవాళ్ళిద్దరూ ఐఐటీలు చదివి, ఇంజనీర్లుగా స్థిరపడ్డారు. ఆఖరి అమ్మాయి మెడిసిన్ చదువుతోంది.

ఇప్పుడు వేణు ముందున్న సమస్య- కన్న పిల్లల పెళ్ళిళ్ళు, ఉపనయనాలు.. భార్య పక్కన లేకుండా తన పిల్లలకు ఉపనయనాలు చెయ్యలేడు. పెళ్ళిళ్ళు చెయ్యలేడు. అందుకు తను మొదట్లో వివాహం చేసుకోవాలి.

ఈ సమాజం మగాడు ఎన్ని పెళ్ళిళ్ళు చేసుకున్నా, ఎంత పెద్ద వయస్సు వాడైనా, ఎంత మంది ఎదిగిన పిల్లలున్నా ఏమీ అనదు. ఎలాంటి గాలివానలకు ఆలయ గాలిగోపురం అల్లాడదు. అలాగే వేణు ఎలాంటి సమస్యలనైనా నిబ్బరంగా గాలిగోపురంలా ఎదుర్కొని నిలబడ్డాడు.

తన కన్న పిల్లల శుభకార్యాలు తన చేతుల మీదుగా జరిపించాలని మూడో పెళ్ళికి వధువుని వెతికే ప్రయత్నం ప్రారంభించాడు వేణు. ■

## కన్నీరు తాగినా...

ఒకోసారి
బతుకు హరివిల్లు
మరోసారి
బతుకు పెనుతుపాను
సుఖము దుఃఖము
నీవు నేను
కలగలుపుకున్నాము
ఒకరికొకరు తోడుగా
వలపుల తిన్నెలలో
పయనిస్తూ పవలిస్తూ
పరవశించి పోయేము
కష్టాల ఒయాసిస్సులలో
దాహార్తులమై దావానలంలా
దహించుకుపోయేము
కన్నీరు తాగినా
పన్నీరుగానే తలచేము
కన్నవారి కోసము
కడదాకా నిలిచేము
వలపు పంటల కోసం
ఎన్నో మంటలు చవిచూసేము
కడకు కలలను
సాకారం చేసుకున్నాము
నీవూ నేనూ
పగలూ రేయీ
ఒకే మాటగా పయనించేము

**-బద్ది నాగేశ్వరరావు**

కథా నిలయం శ్రీకాకుళం